

# ప్రేమ+ మాయ(ద్వేషం)= విశ్వం

పెంచుకుంటుంది.ఆమె విక్రమాదిత్య ను నాశనం చేయాలని భావిస్తుంది.విక్రమాదిత్య కు మహార్షి అనుగ్రహం ఉండటం వల్ల దేవయాని  సంకల్పం నెరవేరదు.కనుక ఆమె అమ్మ వారి ఉపాసన  చేసి, తన సంకల్పాన్ని అమ్మ వారికి నివేదించి చివరకు అమ్మ వారికి ఆహుతి గా మారుతుంది.దేవయాని ద్వేషం కారణంగా మరలా విక్రమాదిత్య ,లలితా దేవి,దేవయాని జన్మించటం జరుగుతుంది.

ప్రస్తుత జన్మలో విక్రమాదిత్య హర్ష గా,లలితా దేవి పుష్ప గా ,దేవయాని మరలా దేవయాని గా పుట్టారు.ప్రస్తుత జన్మలో హర్ష గా పుట్టిన విక్రమాదిత్య కు సవతి తల్లి గా మారి అనేక ఇబ్బందులు గురి చేస్తుంది దేవయాని. దుర్గ మాత అనుగ్రహం తో పుష్ప -  హర్ష లకు మరలా వివాహము జరుగుతుంది.చివరకు ద్వేషం తో ఏమి సాధించ లేమని, ప్రేమతో మాత్రమే అన్ని సాధ్యం అవుతాయని తెలుసుకుంటుంది దేవయాని.

భాగం -1

పూర్వ కాలంలో ప్రతిష్ఠానపురం అనే అందమయిన మహారాజ్యం  ఉండేది.ఆ రాజ్యం అంతా ప్రజలు చాలా సంతోషాలతో, జీవిస్తున్నారు.ఆ రాజ్యం లో సకాలంలో వర్షాలు పడి , పంటలు బాగా పండేవి.ఆ రాజ్యం అంతా ధనధాన్యాలు తో నిండి ఉండేవి.ఆ రాజ్యం మీద శత్రు దేశాల రాజులు కనీసం చూపు కూడా వేసేవారుకారు. ఆ రాజ్యంలో గొప్ప పండితులతో, గొప్ప విద్వాంసుల తో , మంత్ర, తంత్ర జ్యోతిష్య శాస్త్రము లలో ప్రవీణు లైన

గురువులతో నిండి ఉండేది.వారి విద్యలు లోక హితానికి ఉపయోగించే వారు.కానీ లోక వినాశనం కు ప్రయోగించే వారు కాదు. ఆ ప్రతిష్ఠానపురం రాజ్యానికి మూడు వైపుల అడవులతో ,ఒక వైపు మాత్రమే మరొక రాజ్యం తో కలుపబడి ఉండేది.మూడు వైపులా వ్యాపిస్తున్న అడవుల నుండి ఒక మహా నది ఈ రాజ్యానికి ప్రవహిస్తూ ఉండేది.ఈ నది యే ఆ రాజ్యము నకు జీవన ధారగా పిలువబడేది.ఆ రాజ్యానికి విజయేంద్ర వర్మ మహా రాజు.ఆమె భార్య జాహ్నవి దేవి . విజయేంద్ర వర్మ - జాహ్నవి దేవి జంట ప్రజలకు కనువిందుగా ఉండేది. అటువంటి మహా రాజు ఉన్నందుకు రాజ్య ప్రజలు చాలా గర్వంగా భావించే వారు. మంత్రులు కూడా రాజు పట్ల అంత్యంత వినయ విధేయతలతో మెలిగే వారు.ఆ రాజ దంపతులకి చాలా కాలంగా సంతానం కలుగ లేదు.ఒక నాడు రాజ దంపతులు ఒక మహర్షి ను పిలిచి శివుని ప్రీత్యర్థం ఒక యాగం చేశారు.ఆ యాగం ఫలితంగా జాహ్నవి దేవి కి సంతానము కలిగింది. ఆ పరమేశ్వరుని వర ప్రసాదం వల్ల జాహ్నవి దేవి కి అందాల యువరాణి జన్మించింది. ఆమె అందం లోకాతిశయం. ఆ యువరాణి ను ఆ రాజ దంతులిద్దరు అతి గారాబంగా, అల్లారుముద్దుగా లాలించే వారు.అందాల యువరాణి కి లలితాదేవి గా నామకరణం చేశారు.

ఇదిలా ఉండగా అదే రాజ్యానికి చెందిన కౌసల్య పురం అనే గ్రామంలో వెంకటనాధ్ మరియు సుమిత్ర అనే దంపతులు ఉండేవాళ్ళు. వీరిది అతి సామాన్య కుటుంబము.వీరి వృత్తి వ్యవసాయం వీరు ఎంతో అన్యోన్యంగా ఉండే వారు.అయితే వీరికి మహారాజా లక్షణాలతో ఒక బాలుడు ఉదయించాడు.అతని తేజస్సు సూర్య తేజస్సు వలె ఉండేది.మహారాజా లక్షణాలతో, అందమయిన దేహ సౌష్టవం తో శోభిల్లుచున్న ఆ శిశువుకి విక్రమాదిత్య అని నామకరణం చేసారు.అతను పుట్టుకతోనే గొప్ప సౌశీల్యం, మంచి బుద్ధిని కలిగి ఉండే వారు.సూక్ష్మ గ్రాహి, ఆజానుబాహుడు,గొప్ప రూపసి, సింహము వంటి నడక కలిగి ఉండే వారు. తల్లిదండ్రులు అయిన వెంకటనాధ మరియు సుమిత్ర దంపతులు విక్రమాదిత్య ను

భాగము -2

విక్రమాదిత్య , సుబుద్ధి తమ నివాసానికి బయలు దేరుతూ , అడవుల్లో ప్రవహిస్తున్న మహానది తీరానికి చేరుకున్నారు.ఆ నది తీర ప్రాంతం చేరే సమయానికి చీకటి పడటంతో ఆ రాత్రికే అక్కడ బస చేశారు.వారు నిద్ర మేల్కొనే సమయానికి ప్రజల అలికిడి వినబడింది. వారికి అక్కడ కొండ జాతి సమూహం కనబడింది. కొండ జాతి ప్రజలు విక్రమాదిత్య మరియు సుబుద్ధి లను చూసి వారి గూర్చి వివిధ ప్రశ్నలు సంధించారు.దానికి బదులుగా విక్రమాదిత్య మరియు సుబుద్ధి లు తమ పూర్తి వివరాలను , అక్కడికి రావాల్సిన పరిస్థితి గూర్చి ఆ కొండ జాతి ప్రజలకు కూలంకుషంగా వివరించారు.తరవాత కొండ జాతి ప్రయాణ విషయాలను గూర్చి ఆరా తీశారు.

ఆ సమయం లో కొండ జాతి నాయకుడు విక్రమాదిత్య కు ఈ విధంగా బదులిచ్చాడు. "మేము నది కి చుట్టూ ఉన్న అడవుల్లో నివశిస్తున్నాం.ప్రతిష్టానపురం మహారాజు ఆజ్ఞ మేరకు రాజు సందర్శన కు వెళ్తున్నాం.దానికి బదులుగా విక్రమాదిత్య ఏ కారణం చేత రాజ సందర్శన కు వెళ్తున్నారు అని పలికారు.అపుడు కొండ జాతి నాయకుడు ఈ విధంగా సమాధానం చెప్పసాగారు. మహారాజు అయిన ఒకే విజయేంద్ర వర్మ కు ఒకే ఒక గారాల పట్టి శ్రీ లలితా దేవి అనే యువరాణి ఉన్నది.ఆమె ప్రస్తుతం నడి యవ్వనం లో ఉన్నది.ఆమెకు వివాహం చేయాలని భావిస్తున్నారు. సరైన వరుడు కోసం స్వయంవరం పెట్టాలని అనుకున్నాడు. ఆ స్వయంవరం ఏర్పాట్లు కోసం ఆ మహారాజు మమ్మల్ని ఆజ్ఞాపించారు.ఆ స్వయంవరం పరీక్షా అడవుల్లో ఉంటుందని సమాచారం.అందులకై మేము చేయాల్సిన పనులు గూర్చి, తెలుసుకోవడానికి రాజు సందర్శన కు వెళ్తున్నాం. ఆ విషయం తెలియగానే విక్రమాదిత్య కు రాజు ను ప్రత్యక్షంగా చూడాలనే కుతూహలం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Prema+Plus+Maya+Dwesham+Is+Equal+To+Viswam**

* * *